


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
జూన్ 6, 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## కామారెడ్డి జిల్లాలో విషాదం.. నదిలో దిగి ముగ్గురు మృతి

- స్నానానికి దిగి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి
- మృతులు అనిత (40), పావని (14), శివాని (13)గా గుర్తింపు
- ప్రమాదం నుంచి ఒకరిని సురక్షితంగా కాపాడిన స్థానికులు
- ఎల్లమ్మ గుడికి మొక్కులు తీర్చుకోవడానికి వెళ్లగా ఘటన

## తమిళనాడులో వైసీపీ మాజీ ఎమ్మెల్యే అరెస్ట్.. హైదరాబాద్ కు తరలింపు

- హైదరాబాద్ గండిపేట పరిధిలో భూ కబ్జా కేసు
- తమిళనాడు కాంచీపురంలో బొల్లా బ్రహ్మనాయుడు అరెస్ట్
- కోర్టులో ప్రవేశపెట్టేందుకు హైదరాబాద్ పోలీసుల ఏర్పాట్లు



## తుపాకీ వదిలి.. న్యాయశాస్త్రం వైపు అడుగులు.. లాసెట్‌లో మెరిసిన మాజీ మావోయిస్ట్ నేత దేవ్‌జీ

- 5 ఏళ్ల లా కోర్సులో 349వ ర్యాంకు సాధించిన దేవ్‌జీ
- పేదలకు ఉచిత న్యాయ సహాయం అందించడమే తన లక్ష్యమని వెల్లడి
- 50 ఏళ్లు పైబడిన వయసులోనూ పట్టుదలతో చదివి అర్హత సాధించిన వైనం





## 'క్యూర్' పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్లు

- హైదరాబాద్‌లో అల్పాదాయ, మధ్యతరగతి కుటుంబాలకు భారీ గృహ ప్రణాళిక
- 2026-27లో లక్ష ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం
- రాష్ట్రవ్యాప్తంగా మరో 2.50 లక్షల ఇళ్లకు పరిపాలన అనుమతులు
- మహిళల పేర్లపై యాజమాన్య హక్కులు కల్పించాలని నిర్ణయం
- గత ప్రభుత్వ డబుల్ బెడ్‌రూమ్ విధానంపై మంత్రి పొంగులేటి విమర్శలు

హైదరాబాద్ : పేదలు, మధ్యతరగతి కుటుంబాలకు నగరంలోనే గౌరవప్రదమైన నివాస వసతి కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ మహానగరంలోని 'క్యూర్' (ఓఆర్ఆర్ లోపలి ప్రాంతం) పరిధిలో లక్ష ఇందిరమ్మ

(మిగతా 2వ పేజీలో)

# పాలమూరుకు నీళ్లు ముందే..
# ఆ తర్వాతే ఏపీతో చర్చలు

### పాలమూరు, డిండి ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపుపై ఏపీ స్పష్టత ఇవ్వాలి

- 90 టీఎంసీలు, 20 టీఎంసీల హక్కులను అంగీకరిస్తేనే తదుపరి చర్చలు
- తెలంగాణ హక్కులపై రాజీ లేదు.. గోదావరిలో ఒక్క చుక్కనీ వదులుకోం
- పోలవరం--బనకచర్ల అంశం కూడా అదే షరతుపైనే: సీఎం రేవంత్‌రెడ్డి
- కృష్ణా, గోదావరి జలాలపై వ్యూహాత్మక పోరాటం కొనసాగుతోంది
- పాలమూరు ప్రాజెక్టు పనులు 2027 జూన్‌లోగా పూర్తి చేస్తాం
- కర్ణాటక సరిహద్దులో కొత్త బరాజ్‌లతో అదనపు నిల్వల లక్ష్యం



నాగర్‌కర్నూల్: కృష్ణా జలాల పంపిణీ, పాలమూరు-రంగారెడ్డి, డిండి ప్రాజెక్టుల భవిష్యత్తుపై తెలంగాణ ప్రభుత్వం తన వైఖరిని మరింత స్పష్టంగా వెల్లడించింది. తెలంగాణకు రావలసిన నికర జలాల హక్కులను పూర్తిగా అంగీకరించిన తర్వాతే ఆంధ్రప్రదేశ్‌తో ఇతర ప్రాజెక్టుల అంశాలపై చర్చలు జరుపుతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టుకు 90 టీఎంసీలు, డిండి ప్రాజెక్టుకు 20 టీఎంసీల నికర జలాలను కేటాయిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరభ్యంతర పత్రం (ఎన్‌వోసీ) ఇవ్వాలని, ఆ తర్వాతే పోలవరం--బనకచర్ల లేదా ఇతర ప్రాజెక్టులపై చర్చలు ముందుకు సాగుతాయని తేల్చిచెప్పారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పురోగతిని పరిశీలించిన అనంతరం కరివేన రిజర్వాయర్ వద్ద మీడియాతో మాట్లాడిన సీఎం, తెలంగాణ నీటి హక్కుల విషయంలో ఎలాంటి రాజీకి అవకాశం లేదని స్పష్టం చేశారు. కృష్ణా జలాల పంపిణీ వ్యవహారం ఇప్పటికీ బచావత్ ట్రిబ్యునల్ పరిధిలోనే ఉందని, గత ప్రభుత్వ నిర్ణయాల

(మిగతా 2వ పేజీలో)



## సింగరేణి బొగ్గుపై 1,600 కోట్ల మాయాజాలం?

- 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు గల్లంతైందంటూ కేటీఆర్ ఆరోపణ
- సింగరేణి వ్యవహారంపై కేంద్రం వెంటనే విచారణ చేపట్టాలని డిమాండ్
- కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్‌రెడ్డికి లేఖ రాసిన భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు
- అధికారిక రికార్డుల్లో నిల్వలు.. క్షేత్రస్థాయిలో కనిపించడంలేదన్న విమర్శ
- తనిఖీలు జరగకపోవడంపై అనుమానాలు వ్యక్తం చేసిన కేటీఆర్

హైదరాబాద్ : తెలంగాణలోని సింగరేణి సంస్థలో భారీ స్థాయిలో బొగ్గు కుంభకోణం జరిగిందంటూ భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. దాదాపు రూ.1,600 కోట్ల విలువైన 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు మాయమైందని పేర్కొంటూ, ఈ వ్యవహారంపై కేంద్రం తక్షణమే సమగ్ర విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డికి లేఖ రాసిన కేటీఆర్, సింగరేణిలో జరుగుతున్న పరిణామాలు కార్మికులు, ప్రజల్లో

(మిగతా 2వ పేజీలో)

## 198 ఎకరాల భూమి...
## విలువ 30 వేల కోట్లు... కాపాడిన హైడ్రా!

- పుప్పాలగూడలో 198 ఎకరాల ప్రభుత్వ భూమికి కంచె
- రూ.30 వేల కోట్ల విలువైన ఈ భూమికి హైడ్రా రక్షణ
- చారిత్రక రాతి నిర్మాణాలను కాపాడేందుకు చర్యలు
- ఎన్జీవో ఫిర్యాదు, కోర్టు ఆదేశాలతో కదిలిన యంత్రాంగం
- కబ్జాల నివారణకు హైడ్రా ప్రత్యేక డ్రైవ్



# అన్నామలై
# కొత్త రాజకీయ యాత్ర

- బీజేపీకి గుడ్‌బై చెప్పి సరికొత్త ఉద్యమానికి శ్రీకారం
- 'నా మార్గం వేరు.. నా లక్ష్యాలు పెద్దవి' అంటూ ప్రకటన
- రాజకీయ సంస్కృతి మార్పే లక్ష్యమని స్పష్టీకరణ
- We The Leader వేదిక ద్వారా వలంటీర్ల నమోదు
- గంటల్లోనే 10 లక్షలకు పైగా సభ్యత్వాలు నమోదు



చెన్నై : తమిళనాడు రాజకీయాల్లో కీలక పరిణామానికి తెరలేచింది. భారతీయ జనతా పార్టీ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కె.అన్నామలై బీజేపీకి అధికారికంగా వీడ్కోలు పలుకుతూ కొత్త రాజకీయ ఉద్యమాన్ని ప్రారంభించారు. "మారుదాం... మార్చుదాం" అనే నినాదంతో సరికొత్త రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించిన ఆయన, రాష్ట్రంలో కొత్త రాజకీయ సంస్కృతి అవసరమైందని పేర్కొన్నారు. తన రాజీనామాను బీజేపీ అగ్రనాయకత్వం ఆమోదించిందని వెల్లడించిన అన్నామలై,

(మిగతా 2వ పేజీలో)

# పాలమూరుకు నీళ్లు ముందే.. ఆ తర్వాతే ఏపీతో చర్చలు



కారణంగా తెలంగాణకు తీవ్ర నష్టం జరిగిందని రేవంత్‌రెడ్డి విమర్శించారు. తెలంగాణ అవసరాలకు తగిన నీటి వాటాను సాధించుకోవడం ప్రస్తుతం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పాలమూరు--రంగారెడ్డి, డిండి ప్రాజెక్టులకు తగినంత నీటి భద్రత లేకుండా ఇతర అంశాలపై చర్చించడం సమంజసం కాదన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంలో ప్రభుత్వం అత్యంత వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోందని, కేంద్ర జలశక్తి శాఖ స్థాయిలో కూడా తెలంగాణ వాదనలను బలంగా వినిపిస్తున్నామని చెప్పారు.గోదావరి నదిలో తెలంగాణకు ఉన్న 968 టీఎంసీల నికర జల హక్కుల విషయంలో ఒక్క చుక్కనీ వదులుకోబోమని సీఎం స్పష్టం చేశారు. ముందుగా రాష్ట్రానికి కేటాయించిన నీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకునే మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తామని, ఆ తర్వాతే సముద్రంలోకి వెళ్లే వరద జలాలపై చర్చిస్తామని పేర్కొన్నారు. గోదావరిలో తమ వాటా పూర్తిగా వినియోగించుకోవడం తెలంగాణ హక్కు మాత్రమే కాక బాధ్యత కూడా అని ఆయన వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన జలాలను వారు ఎక్కడ వినియోగించుకోవాలనేది వారి నిర్ణయమని, కానీ తెలంగాణ వాటాపై ఎలాంటి సందేహానికీ తావు లేదన్నారు. పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణంపై కూడా సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినప్పటికీ ఆశించిన ఫలితాలు రాలేదని విమర్శించారు. ముఖ్యంగా లిఫ్టులు, పంపులు, ఇతర యంత్రాంగంపై అధిక వ్యయం జరిగిందని, కానీ రైతులకు నీరు అందేలా పూర్తి స్థాయి వ్యవస్థ అభివృద్ధి కాలేదన్నారు. తమ ప్రభుత్వం కాంట్రాక్టులు లేదా కమిషన్ల కోసం కాకుండా ఫలితాల కోసం పనిచేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ ప్రజలకు ప్రయోజనం చేకూర్చే పనులకు ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. ప్రాజెక్టు పనుల పురోగతిపై వివరిస్తూ, రిజర్వాయర్లు, ట్రంక్ కాల్వల నిర్మాణాన్ని ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తున్నామని తెలిపారు. భూసేకరణ తక్కువగా అవసరమయ్యే, ఎక్కువ నిల్వ సామర్థ్యాన్ని కల్పించే పనులను ముందుగా పూర్తి చేస్తున్నామని చెప్పారు. 2027 జూన్ నాటికి పంపులు, లిఫ్టులు, ప్రధాన కాల్వలు, రిజర్వాయర్ల నిర్మాణాన్ని పూర్తి చేసి ఉదండాపూర్ వరకు నీటిని తరలించే లక్ష్యంతో పనిచేస్తున్నామని వెల్లడించారు. ఆ తర్వాత పంపిణీ వ్యవస్థ, డిస్ట్రిబ్యూటరీ కాల్వల నిర్మాణంపై తదుపరి కార్యాచరణ చేపడతామని చెప్పారు. కృష్ణా, భీమా నదులపై తెలంగాణ--కర్ణాటక సరిహద్దు ప్రాంతాల్లో కొత్త బ్రిడ్జి కమ్ బరాజ్‌ల నిర్మాణంపై కూడా ప్రభుత్వం దృష్టి సారించినట్లు సీఎం వెల్లడించారు. కర్ణాటక ఇప్పటికే ఇలాంటి నిర్మాణాల ద్వారా గణనీయమైన నీటి నిల్వలను సాధించిందని, అదే తరహాలో తెలంగాణ కూడా ముందడుగు వేయబోతోందన్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా నీటి నిల్వలతో పాటు భూగర్భ జలాల స్థాయి కూడా పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. కర్ణాటక ప్రభుత్వంతో సమన్వయం ద్వారా సంయుక్తంగా ఈ ప్రణాళికలను అమలు చేసే అవకాశాలను పరిశీలిస్తున్నామని తెలిపారు. కేంద్ర రాజకీయాలపైనా స్పందించిన సీఎం, రాష్ట్ర ప్రయోజనాల విషయంలో తమ ప్రభుత్వం రాజీ పడదని స్పష్టం చేశారు. సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హోదా, రైతు ప్రయోజనాలు, ధాన్యం కొనుగోళ్లు వంటి అంశాల్లో కేంద్రం మరింత సహకరించాలని కోరారు. తెలంగాణ అభివృద్ధి కోసం అవసరమైన అన్ని వేదికలపై తమ ప్రభుత్వం పోరాడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి పాలమూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, పునరావాసం, పర్యావరణ అనుమతుల సమస్యలను వచ్చే ఆరు నెలల్లో పరిష్కరించనున్నట్లు ప్రకటించారు. కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కులను సాధించేందుకు ట్రిబ్యునల్, సుప్రీంకోర్టు స్థాయిలో బలమైన న్యాయపోరాటం కొనసాగుతోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యల ఫలితంగా రాబోయే సంవత్సరాల్లో లక్షల ఎకరాలకు కొత్త సాగునీటి వసతి అందుబాటులోకి వస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# ‘క్యూర్’ పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్లు



ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. అసెంబ్లీ నియోజకవర్గాన్ని యూనిట్‌గా తీసుకుని అల్పాదాయ వర్గాలు (ఎల్ఐజీ), మధ్యతరగతి కుటుంబాలు (ఎంఐజీ) లక్ష్యంగా ఈ భారీ గృహ నిర్మాణ కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు వెల్లడించారు. సచివాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, 2026-27 ఆర్థిక సంవత్సరానికి హైదరాబాద్‌లోని క్యూర్ పరిధిలో లక్ష ఇళ్లతో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో మరో 2.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి ఇప్పటికే పరిపాలన అనుమతులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ మేరకు సంబంధిత శాఖలు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల గృహ సమస్యను కేవలం నివాస అవసరంగా కాకుండా వారి జీవనోపాధి, సామాజిక భద్రత, కుటుంబ సంక్షేమంతో ముడిపడి ఉన్న అంశంగా చూస్తోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన అనేక డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నగరానికి 30 నుంచి 40 కిలోమీటర్ల దూరంలో నిర్మించడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని మంత్రి విమర్శించారు. ఉపాధి అవకాశాలు, పిల్లల విద్య, వైద్య సదుపాయాలు, రవాణా వంటి మౌలిక అవసరాలు దూరమవడంతో అనేక కుటుంబాలు అక్కడికి వెళ్లేందుకు ఆసక్తి చూపలేదని, ఫలితంగా చాలా ఇళ్లు ఖాళీగా మిగిలిపోయాయని పేర్కొన్నారు. అలాంటి పరిస్థితులు మళ్లీ పునరావృతం కాకుండా ప్రజలు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతాలకు సమీపంలోనే కొత్త గృహాలను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. పేద కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా, వారు ఉపాధి కోల్పోకుండా ఉండేలా గృహ నిర్మాణ ప్రణాళిక రూపొందిస్తున్నామని చెప్పారు. ముఖ్యంగా మహిళలకు ఆస్తి హక్కులు కల్పించే దిశగా కొత్త ఇళ్ల యాజమాన్యాన్ని మహిళల పేర్లపై నమోదు చేసే అంశాన్ని ప్రభుత్వం ప్రాధాన్యంగా పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. దీని ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబన, కుటుంబ భద్రత, సామాజిక గౌరవం మరింత బలోపేతం అవుతాయని అభిప్రాయపడ్డారు. నిర్మించబోయే ఇళ్ల డిజైన్లు ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉండాలని, కనీసం 400 చదరపు అడుగుల విస్తీర్ణంతో అన్ని మౌలిక సదుపాయాలు కలిగిన గృహాలుగా అభివృద్ధి చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. నివాసితులకు సౌకర్యవంతమైన జీవనం అందించేలా ఆధునిక ప్రమాణాలతో ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ భారీ గృహ నిర్మాణ కార్యక్రమం ద్వారా నగరంలో సొంతింటి కల నెరవేర్చుకోవాలని ఎదురుచూస్తున్న వేలాది పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రయోజనం చేకూరనుందని అధికారులు భావిస్తున్నారు. రాష్ట్రంలో గృహహీన కుటుంబాలకు స్థిర నివాస వసతి కల్పించడమే కాకుండా మహిళల సాధికారతకు కూడా ఈ కార్యక్రమం కీలకంగా మారనుందని ప్రభుత్వం పేర్కొంటోంది.

# అన్నామలై కొత్త రాజకీయ యాత్ర



ఇకపై ప్రజాకేంద్రిత రాజకీయ మార్పు కోసం ఉద్యమ బాటలో నడుస్తానని స్పష్టం చేశారు. ఫేస్‌బుక్ లైవ్ ద్వారా తన నిర్ణయాన్ని ప్రకటించిన అన్నామలై, ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో మార్పు తీసుకురావాలంటే ముందుగా వ్యక్తులు మారాలని, ఆ తర్వాత సమాజంలో సహజంగానే మార్పు వస్తుందని అభిప్రాయపడ్డారు. “ఇది కేవలం ఒక పార్టీ స్థాపన కాదు. ఒక ఆలోచన, ఒక సిద్ధాంతం, ఒక సామాజిక ఉద్యమం. రాజకీయాలను అధికార పోరాటంగా కాకుండా ప్రజాసేవా వేదికగా మార్చాలి. సామాన్యుడి సమస్యలే రాజకీయాల కేంద్రబిందువుగా మారాలి” అని అన్నారు. ప్రస్తుతం తమకు ఏ రాజకీయ పార్టీతోనూ పోటీ లేదని, అధికార పార్టీలు, ప్రతిపక్షాలు తమ రాజకీయాలు తాము చేసుకోవచ్చని వ్యాఖ్యానించారు. తాము తొలుత ఒక సామాజిక-రాజకీయ ఉద్యమాన్ని నిర్మించడంపైనే దృష్టి సారిస్తున్నామని చెప్పారు. ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలనుకునే వారు ‘ఔవ ɹష్టవ ɹాఘుɹవతీ’ పోర్టల్ ద్వారా వలంటీర్లుగా నమోదు చేసుకోవచ్చని సూచించారు. ఉద్యమంలో చేరే యువతకు రాజకీయ శిక్షణ అందించేందుకు కోయంబత్తూరులో ‘ఏపీజే అబ్దుల్ కలాం సెంటర్ ఫర్ ఎథిక్స్ అండ్ పాలిటిక్స్’ను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. కొత్త ఉద్యమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తున్నట్లు అన్నామలై తెలిపారు. పోర్టల్ ప్రారంభమైన కొద్ది గంటల్లోనే 10 లక్షలకు పైగా మంది సభ్యత్వం తీసుకున్నారని చెప్పారు. ఈ స్పందన రాష్ట్ర ప్రజల్లో ప్రత్యామ్నాయ రాజకీయాలపై ఉన్న ఆసక్తికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. బీజేపీని వీడే నిర్ణయం ఆకస్మికంగా తీసుకున్నది కాదని, దాదాపు 18 నెలల క్రితమే పార్టీ నాయకత్వానికి తన అభిప్రాయాన్ని తెలియజేశానని అన్నామలై వెల్లడించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా బీజేపీ అగ్రనేతలను వ్యక్తిగతంగా కలిసి తన నిర్ణయాన్ని వివరించినట్లు తెలిపారు. అయితే శాసనసభ ఎన్నికల దృష్ట్యా కొంతకాలం బాధ్యతలు కొనసాగించాలని పార్టీ నాయకత్వం కోరిందని చెప్పారు. తమిళుల ప్రయోజనాలను కాపాడుతూ భారతీయుడిగా కొనసాగుతానని అన్నామలై స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నుంచి గ్రామస్థాయి ప్రజాప్రతినిధుల వరకు పదవీకాల పరిమితి ఉండాలని, ఎమ్మెల్యేలు, ఎంపీలు ఎన్నిసార్లు పోటీ చేయాలన్న దానిపైనా పరిమితులు తీసుకురావాలని తన ఉద్యమం భావిస్తోందన్నారు. ఉద్యమం బలోపేతం అయిన తర్వాత మాత్రమే రాజకీయ పార్టీగా మారే అంశాన్ని పరిశీలిస్తామని వెల్లడించారు. తన మద్దతుదారులు సామాజిక మాధ్యమాల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నామలై సూచించారు. రాజకీయ ప్రత్యర్థులపై వ్యక్తిగత దూషణలు, అసభ్య వ్యాఖ్యలు చేయవద్దని, విలువలతో కూడిన రాజకీయ చర్చలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. రాజకీయ మార్పు కోసం ద్వేషం కాదు, చైతన్యమే ఆయుధమవ్వాలని వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా, అన్నామలై నిష్క్రమణతో బీజేపీకి ఎలాంటి నష్టం లేదని తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు పేర్కొన్నారు. బీజేపీ ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ అని, ఒక నాయకుడు పార్టీని వీడటం వల్ల సంస్థాగతంగా ఎలాంటి ప్రభావం ఉండదని చెప్పారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా కొత్త పార్టీలు లేదా ఉద్యమాలు ప్రారంభించవచ్చని వ్యాఖ్యానించారు. మరోవైపు అన్నామలై కొత్త రాజకీయ ప్రయాణాన్ని పలు ప్రాంతీయ పార్టీల నేతలు, ప్రతిపక్ష నాయకులు స్వాగతించడం తమిళనాడు రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసింది.

## 198 ఎకరాల భూమి...
## విలువ 30 వేల కోట్లు... కాపాడిన హైడ్రా!

2019లోనే ఈ రాతి గుట్టలతో పాటు ప్రభుత్వ భూమిని సంరక్షించాలని మున్సిపల్, రెవెన్యూ శాఖలను ఆదేశించింది. అయితే, హద్దులు గుర్తించి ఫెన్సింగ్ వేయడంలో జాప్యం జరగడంతో భూమి కబ్జాకు గురయ్యే ప్రమాదం ఏర్పడింది. దీంతో ‘సొసైటీ టు సేవ్ రాక్స్’ ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వెంటనే స్పందించి, క్షేత్రస్థాయిలో పర్యటించారు. రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి సంయుక్తంగా సర్వే నిర్వహించి, భూమిని ప్రభుత్వ ఆస్తిగా నిర్ధారించుకున్నారు. అనంతరం శుక్రవారం పటిష్టమైన ఫెన్సింగ్ ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం.. సర్వే నంబర్ 452/1లో 174 ఎకరాలు, 454/1లో 119.05 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో ఓవర్‌ల్యాప్ సమస్యల కారణంగా 63.05 ఎకరాలు ప్రైవేటు వ్యక్తులకు చెందినదిగా గుర్తించి, మిగిలిన భూమిలో దేవాలయాలకు 5 ఎకరాలు, దర్గాకు 5 ఎకరాలు కేటాయించగా, నికరంగా 200 ఎకరాల హెచ్ఎండీఏ భూమిని హైడ్రా కాపాడింది. ఈ ఆపరేషన్‌పై ‘సొసైటీ టు సేవ్ రాక్స్’ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. సహజ సిద్ధమైన వ్యూ పాయింట్లు, చారిత్రక గుట్టలను కాపాడి, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసినందుకు హైడ్రాను అభినందించారు. స్థానిక ప్రజలు, పర్యావరణ ప్రేమికులు సైతం ప్రభుత్వ చొరవను కొనియాడారు. ఇదే సమయంలో, ఈ గుట్టలను ఆనుకుని ఉన్న భగీరథమ్మ చెరువును కూడా హైడ్రా పునరుద్ధరిస్తోంది. ఒకవైపు ఎత్తైన కొండలు, మరోవైపు జలకళతో నిండిన చెరువుతో ఈ ప్రాంతం భవిష్యత్తులో ఒక అద్భుతమైన పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## తమిళనాడులో వైసీపీ మాజీ ఎమ్మెల్యే అరెస్ట్.. హైదరాబాద్‌కు తరలింపు



హైదరాబాద్ : హైదరాబాద్ లోని గండిపేట పరిధిలో గల ప్రభుత్వ భూమి కబ్జా కుట్ర కేసులో ఒక సంచలన మలుపు చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడును పోలీసులు ఎట్టకేలకు అరెస్ట్ చేశారు. తమిళనాడులోని కాంచీపురంలో తలదాచుకున్న ఆయనను శుక్రవారం పోలీసులు వ్యూహాత్మకంగా అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అక్కడి నుండి హైదరాబాద్‌కు తరలించారు. ప్రస్తుతం నిందితుడిని కోర్టులో హాజరుపరిచేందుకు పోలీసులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ హైప్రొఫైల్ అరెస్ట్ కోసం సైబరాబాద్ ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్, నార్సింగి పోలీసులు సంయుక్తంగా వ్యవహరించారు. అత్యంత రహస్యంగా ఆపరేషన్ నిర్వహించి బ్రహ్మనాయుడును పట్టుకున్నట్లు సైబరాబాద్ పోలీసులు అధికారికంగా ఒక ప్రకటన విడుదల చేశారు.



## భారతీయం చైర్మన్ డా, రమేష్ సాగర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన కపిల్ కుమార్ అగర్వాల్

### కృష్ణ గోపాల్ సేవా సమితి నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల డైరీ అందజేత

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి : హయత్ నగర్ లోని వివేకనంద మెడికల్ సెంటర్ లో భారతీయం చైర్మన్ డాక్టర్ రమేష్ సాగర్ ని మర్యాదపూర్వకంగా కలసిన కృష్ణ గోపాల్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కపిల్ కుమార్ అగర్వాల్, సభ్యులు పాక సతీష్ యాదవ్, ఈ సందర్భంగా కృష్ణ గోపాల్ సేవా సమితి నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల చిత్రమాలికల డైరీ ని డాక్టర్ రమేష్ సాగర్ కు అందజేశారు. ఈ సందర్భంగా కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ వివేకానంద మెడికల్ సెంటర్ “ఆధ్యాత్మిక ఆరోగ్య నిలయంగా” ఉందని అన్నారు. ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించే భారతీయం నాచురల్ ప్రోడక్ట్ అందించడం అద్భుతమైన విషయం అని అన్నారు. ఒక మెడికల్ సెంటర్ “ఆరోగ్య నిలయంగా” ఒక వైద్య ఆలయంగా” ఉందని అన్నారు వారిని కలవడం ఆనందంగా ఉందని తెలిపారు. అలాగే సమితి సేవా కార్యక్రమాలు చాలా బాగున్నాయ్ అంటూ కొనియాడారు డాక్టర్ రమేష్ సాగర్ గారు.

## భారత ఏఐ ఆశలకు బిగ్ బూస్ట్.. ఆస్ట్రేలియన్ కంపెనీ 2.50 లక్షల కోట్ల పెట్టుబడులు

వ్యక్తం చేశారు. ఈ భారీ ప్రాజెక్టు ద్వారా భారతదేశంలో ఐదు గిగావాట్ల సామర్థ్యం గల సరికొత్త డేటా సెంటర్లను నిర్మించనున్నారు. సిడ్నీ ప్రధాన కేంద్రంగా పనిచేసే ఎయిర్‌ట్రంక్ సంస్థకు అంతర్జాతీయ ఇన్వెస్టర్లు బ్లాక్‌స్టోన్, కెనడియన్ పెన్షన్ ప్లాన్ ఇన్వెస్ట్‌మెంట్ బోర్డ్ నిధులు సమకూరుస్తున్నాయి. ఈ ఏడాది ఆరంభంలో ‘లుమినా క్లౌడ్‌ఇన్‌ఫ్రా’ సంస్థను కొనుగోలు చేయడం ద్వారా ఎయిర్‌ట్రంక్ భారత మార్కెట్లోకి అడుగుపెట్టింది. మోదీ శుక్రవారం ఎయిర్‌ట్రంక్ సీఈఓ రాబిన్ ఖుదాతో సమావేశమయ్యారు. అనంతరం ‘ఎక్స్’ వేదికగా స్పందిస్తూ.. దేశ డిజిటల్ మౌలిక సదుపాయాల రంగంలోనే ఇది భారీ పెట్టుబడి అని కొనియాడారు. ఈ ప్రాజెక్ట్ వల్ల దేశంలో లక్షలాది ఉపాధి అవకాశాలు లభిస్తాయని, స్థానిక సప్లై చైన్ వ్యవస్థ బలోపేతం అవుతుందని, క్లౌడ్ రంగంలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదుగుతుందని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఎయిర్‌ట్రంక్ సంస్థ ముంబై, చెన్నై, హైదరాబాద్ నగరాల్లో 600 మెగావాట్ల సామర్థ్యంతో ప్రాజెక్టులను నిర్మిస్తోంది. తాజా రూ.2.50 లక్షల కోట్ల పెట్టుబడితో ఈ సామర్థ్యాన్ని మరింత విస్తరించనుంది. ప్రపంచవ్యాప్తంగా ఏఐ రేసు తీవ్రమవుతోందని, పెట్టుబడులను ఆకర్షించడంలో భారత్ చూపిస్తున్న వేగం, పారదర్శకత తమను ఎంతగానో ఆకట్టుకున్నాయని రాబిన్ ఖుదా ప్రశంసించారు.

## తుపాకీ వదిలి.. న్యాయశాస్త్రం వైపు అడుగులు.. లాసెట్‌లో మెరిసిన మాజీ మావోయిస్ట్ నేత దేవ్‌జీ

ఒకప్పుడు దండకారణ్యంలో తుపాకీ పట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన చేతులు ఇప్పుడు న్యాయశాస్త్ర పుస్తకాలు పట్టనున్నాయి. మావోయిస్టు మాజీ అగ్రనేత తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, తన కొత్త జీవిత ప్రయాణంలో కీలక అడుగు వేశారు. తెలంగాణలో నిర్వహించిన లాసెట్ (లా కామన్ ఎంట్రన్స్ టెస్ట్) ప్రవేశ పరీక్షలో ఆయన అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. ఐదేళ్ల న్యాయ విద్య కోర్సు కోసం రాసిన ఈ పరీక్షలో 57 మార్కులు సాధించి, 349వ ర్యాంకుతో అర్హత పొందారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో పోలీసుల ఎదుట లొంగిపోయిన దేవ్‌జీ, జనజీవన స్రవంతిలో కలిసిన కొద్ది నెలల్లోనే ఈ ఘనత సాధించడం విశేషం. 1980-82 మధ్యకాలంలో కోరుట్ల ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్ (ఎంపీసీ) చదివిన ఆయనకు, అప్పట్లో తెలుగు సబ్జెక్టులో ఉత్తీర్ణత సాధించలేదు. న్యాయ విద్య చదవాలన్న సంకల్పంతో ఇటీవలే ఇంటర్ బోర్డు నుంచి ప్రత్యేక అనుమతి పొంది మే 13న ఇంటర్ ద్వితీయ సంవత్సరం తెలుగు పరీక్ష రాశారు. ఆ ఫలితాలు ఇంకా వెలువడక ముందే, లాసెట్‌లో మంచి ర్యాంకు సాధించడం ఆయన పట్టుదలకు నిదర్శనం. యాభై ఏళ్లు పైబడిన వయసులోనూ చదువుపై ఆసక్తితో ఈ విజయం సాధించిన దేవ్‌జీ, భవిష్యత్తులో లాయర్‌గా మారి పేద, నిరుపేదలకు ఉచితంగా న్యాయ సహాయం అందించడమే తన లక్ష్యమని చెబుతున్నారు. మరోవైపు గురువారం విడుదలైన లాసెట్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో మొత్తం 73 శాతం మంది అభ్యర్థులు అర్హత సాధించారు. ఈ పరీక్షకు మొత్తం 66,864 మంది దరఖాస్తు చేసుకోగా, 54,374 మంది హాజరయ్యారు. వీరిలో 39,673 మంది కన్వీనర్ కోటా సీట్లకు అర్హత పొందారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ.. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆదేశాల ప్రకారం లా కోర్సుల్లో చేరిన విద్యార్థులకు 75 శాతం హాజరు తప్పనిసరి అని స్పష్టం చేశారు. ఈ ఏడాది 60 ఏళ్లు పైబడిన వారిలో మూడేళ్ల ఎల్ఎల్‌బీలో 348 మంది, ఐదేళ్ల ఎల్ఎల్‌బీలో 21 మంది, ఎల్ఎల్ఎంలో 82 మంది అర్హత సాధించడం గమనార్హం. అలాగే, అర్హత పొందిన వారిలో 7,252 మంది బీటెక్ పూర్తి చేసిన వారు ఉండటం న్యాయ విద్యపై పెరుగుతున్న ఆసక్తిని సూచిస్తోంది.

## కామారెడ్డి జిల్లాలో విషాదం.. నదిలో దిగి ముగ్గురి మృతి

**స్నానానికి దిగి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి**

**మృతులు అనిత (40), పావని (14), శివాని (13)గా గుర్తింపు**

**ప్రమాదం నుంచి ఒకరిని సురక్షితంగా కాపాడిన స్థానికులు**

**ఎల్లమ్మ గుడికి మొక్కులు తీర్చుకోవడానికి వెళ్లగా ఘటన**

కామారెడ్డి జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. మంజీరా నదిలో స్నానానికి దిగి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన బాన్సువాడ మండల పరిధిలో శుక్రవారం జరిగింది. వివరాల్లోకి వెళితే.. పిట్లం మండలం మంగళ్ కిష్టాపూర్ గ్రామానికి చెందిన నలుగురు కుటుంబ సభ్యులు బాన్సువాడ మండలం బుడిమి సమీపంలోని ఎల్లమ్మ ఆలయానికి మొక్కులు చెల్లించుకోవడానికి వెళ్లారు. దర్శనం అనంతరం దగ్గరలోని మంజీరా నదిలో పుణ్యస్నానం చేసేందుకు దిగారు. అయితే, నీటి లోతు, ప్రవాహం ఎక్కువగా ఉండటంతో వారు అదుపుతప్పి గల్లంతయ్యారు. వారి అరుపులు విన్న స్థానికులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో భాను ప్రసాద్ అనే వ్యక్తిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చగలిగారు. కానీ, అప్పటికే అనిత (40), ఆమె కుమార్తెలు పావని (14), శివాని (13) నీట మునిగి మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, స్థానికుల సహాయంతో మృతదేహాలను వెలికితీశారు. ఒకే కుటుంబంలో తల్లి, ఇద్దరు కుమార్తెలు మరణించడంతో వారి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

వార్త మిర్రర్
శనివారం 06 జూన్ 2026



## అంగన్వాడి కేంద్రంలలో పోషకాహార పంపిణీ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 5జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మూటపల్లి అంగన్వాడీ కేంద్రంలలో శుక్రవారం రోజున ప్రభుత్వ ఆదేశాల మేరకు వేసవి సెలవుల 15 జూన్ వరకు పొడిగించిన సందర్భంగా గర్భిణీ స్త్రీలకు బాలింతలకు ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల పిల్లలకు మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు బరువులు ఎత్తులు తీసి తల్లులకు అవగాహన కలిగించి వారికి సరుకులు బియ్యము పప్పు, నూనె, గుడ్లు, పాలు, బాలామృతము, బాలామృతం ప్లస్సు, మురుకులు ఇంటికి ఇవ్వడము జరిగినది. అనంతరం మొక్కలను నాటారు.. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంగెం కీర్తన రమేష్, కార్యదర్శి దివ్య జ్యోతి, సూపర్వైజర్ అనూహ్య, అంగన్వాడి టీచర్ పి. రాజవ్వ, గర్భవతులు బాలింతలు తల్లులు పిల్లలు పాల్గొన్నారు.




## గంగాదేవి పార్క్‌లో మొక్కల నాటిన ఫారెస్ట్ అధికారులు..

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని గంగాదేవి పార్క్‌లో శుక్రవారం రోజున రాయికల్ అటవీశాఖ ఆధ్వర్యంలో మొక్కల నాటడం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు, గ్రామస్థులు కలిసి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్వో భూమేశ్వర్ మాట్లాడుతూ.. చెట్ల పెంపకం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, కార్యదర్శి రాజేష్, కనపర్తి శ్రీనివాస్, అటవీశాఖ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.



## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో కుంకుమ పూజలు
### అమ్మ వారికి ముడుపులు సమర్పణ

వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి జూన్ 5

జగిత్యాల పట్టణఓ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో అధిక జ్యేష్ట మాసం, శుక్రవారం పంచమి పర్వదినం పురస్కరించుకొని, మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఓడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం, అమ్మ వారి ప్రసాదం, తాంబూలం ఆలయ పూజారి ఆశీర్వచనములతో బహుకరించడం జరిగినది. తదనంతరం అమ్మ వారికి ముడుపులు కట్టారు. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్, మహిళా సభ్యులు జయశ్రీ, పద్మ, పుష్పలత, అమూల్య, గంగ జల, జలజ, గంగమ్మ, అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



## రామజీపేట లో మొక్కలు నాటిన బీజేపీ నాయకులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 5

భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ 12 సంవత్సరాల సుపరిపాలన అందించిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా పిలుపు మేరకు అమ్మ పేరు మీద ఒక మొక్క కార్యక్రమంలో భాగంగా రామాజీపేట గ్రామంలో బిజెపి మండల శాఖ, గ్రామ శాఖ ఆధ్వర్యంలో మొక్కలను నాటే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆకుల మహేష్, మండల ఉపాధ్యక్షులు వట్టిమల్ల శ్రీనివాస్, గ్రామ శాఖ బూత్ అధ్యక్షులు గడ్డం మల్లారెడ్డి, పల్లికొండ రవికిరణ్, వార్డు సభ్యులు కంటే భూమేష్, ముఖ్య నాయకులు ఆర్మూర్ నరేందర్, ఆర్మూర్ రాజు, తోకల నరేష్, ఎర్రరెడ్డి, పల్లికొండ నవీన్, ఏనుగంటి నరేష్, కొల్లూరి రానా పాల్గొన్నారు.

# చెట్టు లేనిదే - మానవాళికి మనుగడ లేదు

### .సామ రంగారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి : 5 జూన్ :– ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నందనవనంలోని హనుమాన్ దేవస్థానంలో హస్తినాపురం డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ఎరుకల మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో అమ్మ పేరుతో ఒక మొక్క మొక్కల నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఎల్బీనగర్ బీజేపీ పార్టీ ఇన్‌చార్జ్ మరియు మేడ్చల్ జిల్లా రూరల్ ఇన్‌చార్జ్ సామ రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సామ రంగారెడ్డి మాట్లాడుతూ, ఈ సంవత్సరం హైదరాబాద్ నగరంలో అత్యధికంగా 43.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు కావడం వాతావరణ మార్పుల తీవ్రతకు నిదర్శనమని అన్నారు. తెలంగాణలోని పలు జిల్లాల్లో 45 నుండి 46 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవడంతో పర్యావరణ పరిరక్షణ, మొక్కల పెంపకం మరియు నీటి సంరక్షణ యొక్క ప్రాముఖ్యత మరింత పెరిగిందని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రభుత్వాలతో పాటు ప్రజలు కూడా స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని, ముఖ్యంగా మేధావులు, విద్యావంతులు మరియు యువత పెద్ద ఎత్తున మొక్కల నాటే కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అలాగే వర్షపు నీటి సంరక్షణ కోసం ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి భూగర్భ జలాలను పరిరక్షించాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం 2014 అక్టోబర్ 2న స్వచ్ఛ భారత్ మిషన్‌ను ప్రారంభించి దేశవ్యాప్తంగా పారిశుద్ధ్య విప్లవానికి నాంది పలికిందన్నారు. ఈ పథకం కింద ఇప్పటివరకు 10 కోట్లకు పైగా శౌచాలయాలు నిర్మించబడగా, పారిశుద్ధ్యం, ప్రజారోగ్యం మరియు మహిళల గౌరవాన్ని కాపాడే దిశగా కేంద్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని తెలిపారు. భూమాతను పరిరక్షించడానికి నమామి గంగా మిషన్ ద్వారా గంగా నది పునరుజ్జీవనానికి రూ. 42,500 కోట్లకు పైగా నిధులు కేటాయించారని, గ్రీన్ ఇండియా మిషన్ ద్వారా దేశవ్యాప్తంగా అటవీ విస్తరణను పెంచి పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు కృషి చేస్తున్నారని, అలాగే ప్రధాన నగరాల్లో వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు వివరించారు. తెలంగాణలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఎండలు మండుతున్నాయని, ఎల్–



నినో ప్రభావంతో వర్షాలు ఆలస్యంగా వచ్చే అవకాశం ఉందని, వర్షపాతం తగ్గే పరిస్థితులు నెలకొనవచ్చని పేర్కొన్నారు. ఈ పరిస్థితులను ఎదుర్కొనేందుకు రైతులను, ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేసి తగిన చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. దేవాలయ యొక్క అభివృద్ధి కోసం బిజెపి పార్టీ సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బొగ్గుల మాధవ రెడ్డి , గజ్జల రాజ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గౌని వెంకటేష్ గౌడ్, విజయ్ జీవన్ రెడ్డి, కంది శ్రీనివాస్ రెడ్డి, నీల , గోవర్ధన్ యాదవ్ ,మల్లేష్ యాదవ్, బాలరాజు, శివకుమార్,, సోమిరెడ్డి మునీల్ నాయక్, లక్ష్మీకాంత్ రెడ్డి, టెంపుల్ చైర్మన్ శ్రీకాంత్, భాను ప్రకాష్, అరవింద్, మరి స్థానికులు పాల్గొనడం జరిగింది.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత - శ్రీరాములు అందెల

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి : 5 జూన్ :–

మహేశ్వరం నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని మీర్ పేట్ డివిజన్ లో గల మంత్రాల చెరువు వద్ద ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా డివిజన్ బిజెపి అధ్యక్షుడు తులసి ముకేశ్ ముదిరాజ్‌లి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి స్వచ్ఛ భారత్ మరియు ఏక్ పెడ్ మా కే నామ్ అనే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి బద్దం మహిపాల్ రెడ్డి మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరై మొదటగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ప్రారంభించారు... అనంతరం చెట్ల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని... పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులు మరియు పచ్చదనం తగ్గిపోతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన ఏక్ పెడ్ మా కే నామ్ పిలుపు దేశవ్యాప్తంగా ప్రజల్లో పర్యావరణ చైతన్యాన్ని పెంపొందిస్తోందని పేర్కొన్నారు. అలాగే స్వచ్ఛ భారత్ కార్యక్రమం ద్వారా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, పర్యావరణాన్ని కాపాడడం సాధ్యమవుతుందని తెలిపారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, హరితమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ చెట్ల పెంపకం, పరిశుభ్రత కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి,బిజెపి రాష్ట్ర కోఆపరేటివ్ సెల్ కన్వీనర్ కొలన్ శంకర్ రెడ్డి, శ్రీనివాస్ గుప్తా, జిల్లా కార్యదర్శులు నీలా రవి నాయక్, విజయలక్ష్మి రాజు, జిల్లా మీడియా కన్వీనర్ సాద మల్లా రెడ్డి,



రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, డివిజన్ అధ్యక్షులు, పదాధికారులు, మాజీ కార్పొరేటర్లు మరియు వివిధ మోర్చాల నాయకులు పాల్గొన్నారు.

# మొక్క నాటితే భవిష్యత్‌కు భరోసా

కల్వకుర్తి జూన్ 5 వార్త మిర్రర్ ప్రతినిధి:– పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలే మనకు ప్రాణవాయువును అందించే జీవనాధారమని ఊర్కొండ పేట సర్పంచ్ అబ్దుల్ రషీద్ పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఊర్కొండ మండలంలోని ఊర్కొండ పేట గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించేందుకు విస్తృతంగా మొక్కలు నాటడం అవసరమని అన్నారు. పచ్చదనం పెంపులో గ్రామ ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించి పెద్ద చెట్లుగా పెంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవాలంటే చెట్ల సంరక్షణ అత్యంత ముఖ్యమని పేర్కొన్న ఆయన, చెట్లను నరికే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రేపాని శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి ఇబ్రాహీం, గ్రామస్తులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



# వార్షిక తనిఖీల్లో భాగంగా వలిగొండ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన- జిల్లా ఎస్ పి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లాలో వార్షిక తనిఖీలో బాగంగా వలిగొండ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పి అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పోలీస్ స్టేషన్ ని ఈ రోజు వార్షిక తనిఖీలో బాగంగా జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ తనిఖీ చేశారు ,ముందుగా పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తునా సిబ్బంది యొక్క యూనీఫాం దరించే విదానం మరియు వారి యొక్క వ్యక్తి గత సామగ్రి ఉండే పెట్టెను తనిఖీ చేసిన యెడల పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాన్ని సందర్శించారు. పోలీస్ స్టేషన్ లోపల జనరల్ డైరీ పరిశీలించిన తర్వాత హెల్ప్ డెస్క్ విదులు అడిగి తెలుసుకున్నారు. సెక్షన్ ఇన్చార్జి వద్ద గల జనరల్ డైరీ ని తనిఖీ చేసి వారి యొక్క విధులను గురించి విచారించారు,కోర్టు రికార్డు గది తనిఖీ చేసి ఎవిడెన్స్ ప్రాపర్టీ ని ఆర్డర్ లో పెట్టుకోవాలి అని ఆదేశించారు. ఈ పెట్టి ,పిటిషన్ పెండింగ్ ,రెజిస్టర్డ్ పిటిషన్ లను ఎప్పటికీఅప్పుడు సంబందిత రికార్డు లలో పొందుపరచాలని ఆదేశించారు జజుచీూ ,జ×ూ=,పోర్టల్ ల పనితీరును పరిశీలించారు, సైబర్ నేరాల వివరాల యొక్క పాత కేసుల వివరాలను కంప్యూటరు లో తనిఖీ చేశారు,లాక్ అప్ రూమ్ తనిఖీ చేసి వాటిలో గల సి సి టీవీ ల పనితీరు అడిగి తెలుసుకున్నారు. రౌడీ షీటర్ ల యొక్క రికార్డు లను పరిశీలించి వారి యొక్క ప్రవర్తనల గురించి అడిగి తెలుసుకున్నారు పోలీస్ స్టేషన్ బయట గల రికవరీ వాహనాల ను పరిశీలించి వాటికి సంబందించిన క్రైమ్ నెంబర్ ని వాటిపైన వేసి వాటి యొక్క నేరాల నెంబర్ ఆధారంగా ఆర్డర్ లో పెట్టాలి అని ఆదేశించారు.




ఈ ఇన్స్పెక్షన్ జిల్లా ఎస్పీగారి ఆద్వర్యంలో చౌటుప్పల్ జోన్ డిఎస్పి మధుసూదన్, సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు,సబ్ ఇన్స్పెక్టర్ యుగేందర్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణ తోనే మానవాళి మనుగడ

### - వెంకటాపూర్ సర్పంచ్ సేగ్గం వెంకటేష్ -

వార్త మిర్రర్ మందమర్రి జూన్ 5: పర్యావరణ పరిరక్షణతోనే మానవాళి మనుగడ ఆధారపడి ఉందని దీనిలో దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ సేగ్యం వెంకటేష్ కోరారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించి మాట్లాడారు. గ్రామాలలో విరివిగా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలన్నారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు అధికంగా పండుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిద్దుల రాజేశ్వరి వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.





# కిష్టంపేట లో మామిడి తోట దగ్ధం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 5

20ఏళ్ళుగా పెంచుకున్న 2 ఎకరాల రెండు గుంటల తోటలోని 35 మామిడి చెట్లను గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని కిష్టంపేట గ్రామంలో జరిగిన ఈ ఘటన గురువారం సంబవించింది. బాధితుడు కచ్చకాయల శేఖర్ కథనం ప్రకారం.. కిష్టంపేట గ్రామానికి చెందిన కచ్చకాయల శేఖర్ అనే వ్యక్తి రెండు ఎకరాల రెండు గుంటల తోటలో 35 మామిడి చెట్లను 20 ఏళ్ల కిందట నాటారు. 18 సంవత్సరాల నుండి తోట కాపు కాస్తోంది. గురువారం గుర్తు తెలియని వ్యక్తులు తోటకు నిప్పంటించడంతో మామిడి చెట్లన్నీ కాలిపోయాయి. బాధిత రైతు తోటలోకి వెల్లి చూడగా మామిడి చెట్లన్నీ కాలిబూడిదయ్యాయి. సుమారు రూ.2 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు బాధిత రైతు వాపోయారు. ఈ సంఘటనపై రాయికల్ తహసీల్దార్ కు ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపారు.



# వాసవి మాతాకు అతిక వాయినం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 5జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని వాసవి మాత ఆలయంలో శుక్రవారం ఆర్యవైశ్య మహిళలు 44 రకాల వాయినాలను వాసవి మాతకు సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## లా ప్రవేశ పరీక్షలో ఉత్తమ ర్యాంక్ సాధించిన శంకర్ ..


TG LAWCET- 2026 :: RANK CARD
OSMANIA UNIVERSITY, HYDERABAD
12623007115
Convener

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 5

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట కు చెందిన తిరుమల శంకరయ్య న్యాయ విద్య ప్రవేశ పరీక్షలో 3137 స్టేట్ ర్యాంకుతో సత్తా చాటారు. మే 18 న నిర్వహించిన లా ప్రవేశ పరీక్షలో రాష్ట్రస్థాయిలో 3137 ర్యాంక్ సాధించారు. తిరుమల శంకర్ జగిత్యాల శ్రీ కాసుగంటి నారాయణరావు కళాశాలలో 1993లో బి ఏ డిగ్రీ పూర్తి చేశారు. అనంతరం చదువు మానేసి గల్ఫ్ బాట పట్టారు. 33 సంవత్సరాల దీర్ఘకాళిక విరామం తరువాత న్యాయ విద్య చదివి ప్రజలకు న్యాయపరంగా సేవలశీదించాలని నిచ్చయించుకొని, లా 3 సంవత్సరాల ప్రవేశం కోసం ఎంట్రన్స్ రాయగా, ఉస్మానియా యూనివర్సిటీ గురువారం రోజు ఫలితాలను విడుదల చేసింది. అందులో శంకరయ్య 57 మార్కులతో రాష్ట్రస్థాయిలో 3137 స్థానాన్ని దక్కించుకోనీ ఆణి ముత్యముగా నిలిచారు. దీంతో అతడిని గ్రామ ప్రజలు, మిత్రులు, నాయకులు అభినందించారు.



## సంస్థాన్ నారాయణపురం డెవలప్మెంట్ కమిటీతో గ్రామ అభివృద్ధికై ఒక్కటవుతున్నాం... హాజరై ఆశీర్వదించండి

### మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఉప్పల లింగస్వామి వినతి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సంస్థాన్ నారాయణపురం డెవలప్మెంట్ కమిటీ, గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో 07-06-2026 రోజున ఉదయం 11 గంటలకు మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో గ్రామ అభివృద్ధికై పార్టీలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఉద్దేశంతో అందరం కలుసుకొని సమావేశం అవుతున్న సందర్భంగా ఆ సమావేశానికి హాజరు కావాలని, మీ అమూల్యమైన సూచనలు ఇవ్వాలని స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి వినతి పత్రాన్ని అందించిన కాంగ్రెస్ మండల నాయకులు ఉప్పల లింగస్వామి

# నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్

**-బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందే రామచందర్-**



వార్త మిర్రర్ మందమర్రి జూన్ 5:

రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సీఎంఆర్ఎఫ్ పథకం నిరుపేద ప్రజలకు వరమని దీనిని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వి నియోగం చేసుకోవాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందే రామచందర్ కోరారు. మండలంలోని చిర్రకుంట గ్రామానికి చెందిన వేల్పుల ప్రకాష్, రామటెంకి శిరీష లకు మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం గ్రామ సర్పంచ్ రామటెంకి శ్రీలత తో కలిసి లబ్ధిదారు లకు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లోని ప్రజా ప్రభుత్వం నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా వారి అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కొరకు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటు పడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ పెద్దల రాజయ్య సీనియర్ నాయకులు, రామటెంకి తిరుపతి, అత్తి పోశయ్య , దుర్గం సుధాకర్, యూత్ నాయకులు ఒడ్నాల సాయి , జై లు పాల్గొన్నారు

# అన్ని రంగాల్లో మాదిగలు అత్యున్నత స్థాయికి ఎదగాలి

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డా. గోవిందు నరేష్ మాదిగ**



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జూన్ 05

తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలు విద్యా, సామాజిక, ఆర్థిక, వ్యాపార రంగాలతో పాటు రాజకీయంగానూ అత్యున్నత స్థాయికి ఎదగాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోవిందు నరేష్ మాదిగ అని అన్నారు.చౌటుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా రెండవసారి ఎన్నికైన బోయ దేవేందర్ ను ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శాలువా కప్పి, పూలమాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ?ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సాగించిన పోరాటాల వల్లే మాదిగలకు రాజకీయ గుర్తింపు లభించిందన్నారు.బోయ దేవేందర్ చిన్నతనం నుంచే తండ్రి స్ఫూర్తితో నిస్వార్థ ప్రజాసేవకుడిగా, క్రమశిక్షణతో పనిచేస్తూ రెండవసారి అధ్యక్షుడిగా ఎన్నిక కావడం అభినందనీయమన్నారు. వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ, మూడు దశాబ్దాలుగా జాతి కోసం శ్రమిస్తున్న మందకృష్ణ మాదిగకు,ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి అండగా నిలవాలని కోరారు.ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర నాయకులు ఊదరి వెంకటేష్ మహాజన్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొడ్డు శ్రవణ్ కుమార్, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ రాము, నాయకులు చింతల సాయిలు, ఆరుట్ల లింగస్వామి, బొడ్డు గణేష్, ఊదరి భాస్కర్, బోదుల స్వామి, చెక్క లింగస్వామి, వీరమల్ల సత్తయ్య, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

# దివిస్ లేబరేటరీస్ లో పర్యావరణ దినోత్సవం

**ఏక్ పేడ్ మా కే నామ్' కింద భారీగా మొక్కల నాటడం**





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతిదిని జూన్ 05

ప్రతి ఒక్కరూ పర్యావరణ హిత జీవనశైలిని అలవర్చుకోవాలని దివిస్ పరిశ్రమ ఉపాధ్యక్షులు ఎస్. రామకృష్ణ, జి. హేమంత్ కుమార్ అని అన్నారు.53వ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం దివిస్ లేబరేటరీస్ ఆవరణలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగుల చేత పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించి, 'పది ఎకో లైఫ్ స్టైల్స్' అవగాహన కరపత్రాన్ని ఆవిష్కరించారు.?కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ సూచనల మేరకు 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమంలో భాగంగా పరిశ్రమ ఆవరణలో భారీగా మొక్కలు నాటారు. ఏజీఎం డి.వి. రాఘవేంద్రరావు ఆధ్వర్యంలో ఉద్యోగులు రూపొందించిన పర్యావరణ నమూనాల ప్రదర్శన స్టాల్ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జీఎంలు జి. బాలకిషోర్, పి. సుధాకర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# ధోని అడ్డాలో రోహిత్, కోహ్లీ విధ్వంసం మామూలుగా లేదుగా.. అసలు మ్యాటర్ తెలిస్తే షాకే



భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ నవంబర్ 30న ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్ రాంచీలోని అంతర్జాతీయ స్టేడియంలో జరుగుతుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ చాలా కాలం తర్వాత భారతదేశంలో వన్డే మ్యాచ్ ఆడనున్నారు. ధోని అడ్డాలో రోహిత్, కోహ్లీ విధ్వంసం మాములుగా లేదుగా.. అసలు మ్యాటర్ తెలిస్తే షాకే మహేంద్ర సింగ్ ధోని స్వస్థలం రాంచీలో మరోసారి క్రికెట్ ఉత్సాహం కనిపించనుంది. దాదాపు మూడు సంవత్సరాల తర్వాత, నవంబర్ 30 న %జీజూ% అంతర్జాతీయ స్టేడియంలో భారత్ %-% దక్షిణాఫ్రికా వన్డే మ్యాచ్ జరగనుంది. ఉత్సాహం ఎంతగా ఉందంటే, చలికాలపు రాత్రి కూడా, వేలాది మంది క్రికెట్ అభిమానులు అర్ధరాత్రి నుంచే స్టేడియం వెలుపల వరుసలో క్యూ కట్టారు. జాకెట్లు , మఫ్లర్లు, టోపీలు, దుప్పట్లు ధరించి ఉదయం 9 గంటలకు కౌంటర్లు తెరిచిన వెంటనే తమ అభిమాన భారత స్టార్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆటను ప్రత్యక్ష ప్రసారంలో చూసే అవకాశం లభిస్తుందని ఆశించి టిక్కెట్లు కొనుగోలు చేశారు.రాత్రి 12 గంటల నుంచే టిక్కెట్ల కోసం క్యూ.. స్టేడియంలో జరిగే ఈ అంతర్జాతీయ మ్యాచ్ కోసం, %జీజూ% స్టేడియం వెలుపల ఉన్న 6 టికెట్ కౌంటర్ల నుంచి ఈరోజు, అంటే నవంబర్ 25న ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 3:00 గంటల వరకు ఆఫ్‌లైన్ టిక్కెట్లను విక్రయించారు. అయితే, క్రికెట్ పట్ల ఉన్న క్రేజ్ ఎంతగా ఉందంటే, అభిమానులు అర్ధరాత్రి 12:00 గంటల నుంచే స్టేడియం వెలుపల ఉన్న టికెట్ కౌంటర్ లైన్‌ను ముందు క్యూ నిలిచారు. ఈ మ్యాచ్ టిక్కెట్ ధరలు రూ .1200 నుంచి రూ .12,000 వరకు ఉన్నాయి. వివిధ విభాగాల దిగువ, ఎగువ శ్రేణికి వేర్వేరు ధరలు నిర్ణయించారు. ఇంకా, ఆతిథ్యాన్ని బట్టి టికెట్ ధరలు మారుతూ ఉంటాయి. ఆఫ్‌లైన్ టికెటింగ్ కోసం ఆరు కౌంటర్లు ఏర్పాటు చేశారు. రెండు కౌంటర్లలో, ఆన్‌లైన్‌లో టిక్కెట్లు కొనుగోలు చేసిన వారికి రసీదులు చూపించిన తర్వాత ఆఫ్‌లైన్ టిక్కెట్లు జారీ చేయనున్నారు. ఒక కౌంటర్ మహిళలకు రిజర్వు చేశారు. ప్రతి వ్యక్తికి గరిష్టంగా రెండు టిక్కెట్లు అందుబాటులో ఉన్నాయి. ఆధార్ కార్డును తప్పనిసరిగా సమర్పించాలి. ఇంకా, టిక్‌టాక్ బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించడానికి, అభిమానులు టికెట్ కౌంటర్లలో టిక్కెట్లను క్రమబద్ధంగా అందుకునేలా చూసు కోవడానికి పెద్ద సంఖ్యలో భద్రతా దళాలను మోహరించారు. ఇవి కూడా చదవండిఏకంగా 89 మంది ప్లేయర్లకు ఇచ్చిపడేసిన వైభవ్ సూర్యవంశీ.. అదేంటంటే.? మొదటి బ్యాచ్‌లో ఐదుగురు ఆటగాళ్ళు రాంచీకి.. ఈరోజు ఐదుగురు భారత ఆటగాళ్ళు రాంచీకి చేరుకుంటారు. ఇందులో రుతురాజ్ గైక్వాడ్, హర్షిత్ రాణా, తిలక్ వర్మ, ప్రసిద్ధ్ కృష్ణ, అర్ష్దీప్ సింగ్ ఉన్నారు. భారత జట్టులోని మిగిలిన సభ్యులు, దక్షిణాఫ్రికా జట్టు నవంబర్ 27న గౌహతి నుంచి రాంచీకి చేరుకుంటారు. ఆటగాళ్ళు రాంచీలోని బిర్సా ముండా విమానాశ్రయం నుంచి బయలుదేరి నేరుగా రాడిసన్ బ్లూ హోటల్‌కు వెళతారు. అక్కడ వారు నవంబర్ 28, 29 తేదీలలో %జీజూ% అంతర్జాతీయ స్టేడియంలో బస చేసి ప్రాక్టీస్ చేస్తారు.భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ నవంబర్ 30న ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్ రాంచీలోని అంతర్జాతీయ స్టేడియంలో జరుగుతుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ చాలా కాలం తర్వాత భారతదేశంలో వన్డే మ్యాచ్ ఆడనున్నారు. ధోని అడ్డాలో రోహిత్, కోహ్లీ విధ్వంసం మాములుగా లేదుగా.. అసలు మ్యాటర్ తెలిస్తే షాకే మహేంద్ర సింగ్ ధోని స్వస్థలం రాంచీలో మరోసారి క్రికెట్ ఉత్సాహం కనిపించనుంది.

దాదాపు మూడు సంవత్సరాల తర్వాత, నవంబర్ 30 న %జీజూ% అంతర్జాతీయ స్టేడియంలో భారత్ %-% దక్షిణాఫ్రికా వన్డే మ్యాచ్ జరగనుంది. ఉత్సాహం ఎంతగా ఉందంటే, చలికాలపు రాత్రి కూడా, వేలాది మంది క్రికెట్ అభిమానులు అర్ధరాత్రి నుంచే స్టేడియం వెలుపల వరుసలో క్యూ కట్టారు. జాకెట్లు , మఫ్లర్లు, టోపీలు, దుప్పట్లు ధరించి ఉదయం 9 గంటలకు కౌంటర్లు తెరిచిన వెంటనే తమ అభిమాన భారత స్టార్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆటను ప్రత్యక్ష ప్రసారంలో చూసే అవకాశం లభిస్తుందని ఆశించి టిక్కెట్లు కొనుగోలు చేశారు.రాత్రి 12 గంటల నుంచే టిక్కెట్ల కోసం క్యూ.. స్టేడియంలో జరిగే ఈ అంతర్జాతీయ మ్యాచ్ కోసం, స్టేడియం వెలుపల ఉన్న 6 టికెట్ కౌంటర్ల నుంచి ఈరోజు, అంటే నవంబర్ 25న ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 3:00 గంటల వరకు ఆఫ్‌లైన్ టిక్కెట్లను విక్రయించారు. అయితే, క్రికెట్ పట్ల ఉన్న క్రేజ్ ఎంతగా ఉందంటే, అభిమానులు అర్ధరాత్రి 12:00 గంటల నుంచే స్టేడియం వెలుపల ఉన్న టికెట్ కౌంటర్ లైన్‌ను ముందు క్యూ నిలిచారు. ఈ మ్యాచ్ టిక్కెట్ ధరలు రూ .1200 నుంచి రూ .12,000 వరకు ఉన్నాయి. వివిధ విభాగాల దిగువ, ఎగువ శ్రేణికి వేర్వేరు ధరలు నిర్ణయించారు. ఇంకా, ఆతిథ్యాన్ని బట్టి టికెట్ ధరలు మారుతూ ఉంటాయి. ఆఫ్‌లైన్ టికెటింగ్ కోసం ఆరు కౌంటర్లు ఏర్పాటు చేశారు. రెండు కౌంటర్లలో, ఆన్‌లైన్‌లో టిక్కెట్లు కొనుగోలు చేసిన వారికి రసీదులు చూపించిన తర్వాత ఆఫ్‌లైన్ టిక్కెట్లు జారీ చేయనున్నారు. ఒక కౌంటర్ మహిళలకు రిజర్వు చేశారు. ప్రతి వ్యక్తికి గరిష్టంగా రెండు టిక్కెట్లు అందుబాటులో ఉన్నాయి. ఆధార్ కార్డును తప్పనిసరిగా సమర్పించాలి. ఇంకా, టిక్‌టాక్ బ్లాక్ మార్కె టింగ్‌ను నిరోధించడానికి, అభిమానులు టికెట్ కౌంటర్లలో టిక్కెట్లను క్రమబద్ధంగా అందుకునేలా చూసుకోవడానికి పెద్ద సంఖ్యలో భద్రతా దళాలను మోహరిం చారు. ఇవి కూడా చదవండిఏకంగా 89 మంది ప్లేయర్లకు ఇచ్చిపడేసిన వైభవ్ సూర్యవంశీ.. అదేంటంటే.? మొదటి బ్యాచ్‌లో ఐదుగురు ఆటగాళ్ళు రాంచీకి.. ఈరోజు ఐదుగురు భారత ఆటగాళ్ళు రాంచీకి చేరుకుంటారు. ఇందులో రుతురాజ్ గైక్వాడ్, హర్షిత్ రాణా, తిలక్ వర్మ, ప్రసిద్ధ్ కృష్ణ, అర్ష్దీప్ సింగ్ ఉన్నారు. భారత జట్టులోని మిగిలిన సభ్యులు, దక్షిణాఫ్రికా జట్టు నవంబర్ 27న గౌహతి నుంచి రాంచీకి చేరుకుంటారు. ఆటగాళ్ళు రాంచీలోని బిర్సా ముండా విమానాశ్రయం నుంచి బయలుదేరి నేరుగా రాడిసన్ బ్లూ హోటల్‌కు వెళతారు. అక్కడ వారు నవంబర్ 28, 29 తేదీలలో %జీజూ% అంతర్జాతీయ స్టేడియంలో బస చేసి ప్రాక్టీస్ చేస్తారు.